TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 25 | శనివారం, 08 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 25 | 08-08-2026 (SATURDAY) | PAGES: 4 | RS : 5/-

## చేనేతకు 50 ఏళ్లకే పింఛన్



**అమరావతి, ఆగస్టు 07**చేనేతలను ఆదుకునేందుకే నేతన్నల నేస్తం పథకాన్ని తెచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు సాయం అందిస్తున్నామన్నారు. బాపట్ల జిల్లా కొత్తపేటలో 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇవ్వకున్నా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. సబ్సిడీపై చేనేత కార్మికులకు విద్యుత్ ఇస్తామన్న సీఎం, ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.చీరాల కర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు ఎగుమతి : దేశం గర్వించే కళ చేనేత కళ అని, మన రాష్ట్రం ఇలాంటి కళలకు నిలయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. మన నేత కార్మికులు అగ్గిపెట్టెలో పట్టే చీర తయారు చేశారని గుర్తు చేశారు. "చీరాల కర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు ఎగుమతి చేసేవారు. చీరాలను ఒకప్పుడు మినీ ముంబ యి అనేవారు. అనేక చేనేత ఉత్పత్తులకు గుర్తింపు తీసుకొచ్చారు. 1.27లక్షల మంది ఈ రంగంపైనే ఆధారపడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు టీడీపీకే ఓటు వేశారు. సబ్సిడీపై చేనేతలకు విద్యుత్ ఇస్తామన్నాం, మాట నిలబెట్టుకున్నాం.చేనేతలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తున్నాం. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. చేనేతలకు రూ.25 వేలు ఇస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చాం. ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది. తప్పకుండా మీ రుణం తీర్చుకుంటాం. సంజీవని పేరుతో రూ.2.50 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నాం. ఎవరికీ ఇబ్బంది లేని పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చాం. రెండేళ్లలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## FCRA బిల్లుపై అమెరికాకు ఎందుకు?

- అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- షేక్ హసీనా ఈవెంట్‌తోనూ భారత్‌కు సంబంధం లేదని క్లారిటీ



**న్యూ ఢిల్లీ :**విదేశీ నిధుల నియంత్రణ చట్టం ( FCRA) సవరణ బిల్లుపై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన వ్యాఖ్యల్ని భారత్ తోసిపుచ్చింది. ఇంకా పలు జాతీయ, అంతర్జాతీయ అంశాలపై కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ( FCRA) శుక్రవారం తన వైఖరిని వెల్లడించింది. ఇందులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా దిల్లీలో నిర్వహించిన ఈవెంట్, భారత ప్రధాని నరేంద్ర మోదీ– ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మధ్య టెలిఫోన్ సంభాషణ, శ్రీలంక మత్స్యకారుల సమస్య, సౌదీ– పాకిస్థాన్– తుర్కియే రక్షణ ఒప్పందం వంటి కీలక అంశాలున్నాయి.

## ఇంటి ముంగిటకే పౌర సేవలు




**హైదరాబాద్, ఆగస్టు 7:** నగరంలోని బేగంపేటలో , ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన 'ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్' కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా ప్రారంభించారు. పాలనలో ఆధునిక సాంకేతికతను సద్వినియోగం చేసుకోవడంపై నిర్వహించిన ఈ సదస్సులో మహారాష్ట్ర సీఎంవో చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్, మిత్రా సీఈవో ప్రవీణ్ పరదేశి, సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఎండీ జీవీఎల్ సత్యకుమార్, నేషనల్ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా సీఈవో డా.దేవేష్ త్యాగి, అలాగే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ అడిషనల్ సెక్రటరీ సౌరభ్ కె.తివారీ వంటి ప్రముఖ అధికారులు పాల్గొని తమ ఆమోదయోగ్యమైన సలహాలు, అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలోనే డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్‌తో పాటు మోసాలకు తావులేని బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల సేవలను అందుబాటులోకి తెస్తున్నాం. టీ–ఫైబర్ ద్వారా దాదాపు 80 లక్షలకు పైగా గ్రామీణ కుటుంబాలకు డిజిటల్ కనెక్టివిటీ అందించడమే లక్ష్యం. అలాగే, వృద్ధులు, దివ్యాంగులకు పౌర సేవలను నేరుగా ఇంటి ముంగిటకే త్వరలో అందిస్తాం. 'డిజిటల్ ఆఫీస్' ప్రాజెక్ట్ ద్వారా పేపర్ లెస్ గవర్నెన్స్‌ను వేగవంతం చేస్తాం. 20కి పైగా ప్రభుత్వ శాఖలను ఒకే తాటిపైకి రియల్ టైమ్ గవర్నమెంట్ డ్యాష్ బోర్డును సైతం రూపొందిస్తున్నాం' అని అన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్, ఆగస్టు 7:** చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణ పేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగా ణ అగ్రస్థానంలో ఉందన్నా రు. ద్వారా యువత కు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేసు ్తన్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలి

- ఈ నెల 10న వరుణయాగం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం
- ముహూర్తం ఖరారు చేసిన యాదగిరిగుట్ట ఆలయ అర్చకులు
- దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాగ క్రతువులు



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఈ నెల 10న వరుణ యాగం నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యామ్ తీరంలోని విజయ విహార్ ప్రాంగణం వేదికగా ఈ యాగం చేయనున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేద పండితులు ఖరారు చేసిన ముహూర్తం ప్రకారం యాగ క్రతువులు నిర్వహించనున్నారు. పూర్ణాహుతిలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి : 10న సాయంత్రం జరిగే మహత్తర పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని యాదాద్రి ధర్మకర్తల మండలి ఛైర్మన్ మన్నె సత్య నారాయణ రెడ్డి (ఎంఎస్?ఎన్? రెడ్డి) తెలిపారు. కృష్ణ, గోదావరి నదులు, రిజర్వాయర్లు, చెరువులు జలకళ సంతరించుకోవాలని, పాడి పంటలు బాగా పండాలనే సంకల్పంతో సీఎం ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.దాదాపు 22 లక్షల ఎకరాల ఆయకట్టు : ఆగస్టు 10న సాయంత్రం 3:20 నుంచి 3:24 నిమిషాల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరు కానున్నారు. 108 మంది రుత్వికులు, 11 హోమగుండాలు, వేద పండితులు, అర్చక బృందం ఈ యాగంలో పాల్గొంటారని దేవాదాయ శాఖ తెలిపింది.రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఎల్ నినో ప్రభావం తొలగిపోయి ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర ప్రాజెక్టుల్లో నీరు చేరినప్పటికీ శ్రీశైలం నుంచి నీటి విడుదల కాకపోవడంతో నాగార్జునసాగర్ ప్రస్తుతం డెడ్ స్టోరేజ్‌లోనే ఉంది. శ్రీశైలం నిండటానికి మరో వారం రోజులు పట్టే అవ కాశం కనిపిస్తుంది.

## మిషన్ భగీరథ'కు పదేళ్లు




**హైదరాబాద్,**తెలంగాణలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, సుం`క్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ప్రతిష్టాత్మక 'మిషన్ భగీరథ' పథకం నేటితో విజయవంతంగా పదేళ్లు ) పూర్తి చేసుకుంది. ఈ చారిత్రాత్మక మైలురా యిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు.ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్న ఆయన.. మిషన్ భగీరథ అనేది కేవలం ఒక సాధారణ ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఒక మహత్తరమైన తాగునీటి విప్లవమని కొనియాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, మానసపుత్రిక నుంచి పుట్టుకొచ్చిన ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలిచిందని హరీశ్ రావు గుర్తుచేశారు:కష్టాలకు చరమగీతం: ఒకప్పుడు బిందెడు నీళ్ల కోసం కిలోమీటర్ల దూరం నడిచే మహిళల కష్టాలను, వేసవి నీటి ఎద్దడిని తీర్చడానికి కేసీఆర్ ఈ బృహత్ యజ్ఞానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

## కేసీఆర్ హయాం పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్!





**హైదరాబాద్, ఆగస్టు 7:** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఒక ఘాటైన బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన చేనేత కార్మికుల పరిస్థితి కాంగ్రెస్ పాలనలో తీవ్రంగా దిగజారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం వేడుకలు జరుపుకోవడానికే పరిమితం కాకుండా, రాత్రింబవళ్లు కష్టపడే నేతన్నల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.కేసీఆర్ హయాం సంక్షేమానికి ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ లేఖలో ఆరోపించారు..నేతన్న బీమా & చేయూత బంద్: 55,000 మందికి పైగా కార్మికులకు ప్రీమియం చెల్లిస్తూ అందించిన 'నేతన్న బీమా' (రూ. 5 లక్షల ఇన్సూరెన్స్), అలాగే పొదుపనకు ఊతమిచ్చే 'నేతన్నకు చేయూత' పథకాల చెల్లింపులను నిలిపివేశారని మండిపడ్డారు.

## వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే



**ఢిల్లీ:** తెలంగాణలో అధికారంలోకి రావడమే బీజేపీ టార్గెట్ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. అధికారం చేపట్టే విషయంలో ఎవరితోనూ పొత్తు ఉండదని పేర్కొన్నారు. తెలంగాణలో జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ఆయన తేల్చి చెప్పారు. అయితే, ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామి అని, దానిపై జాతీయస్థాయిలోనే నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు.బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీజేపీ బలోపేతంపై కీలకంగా చర్చించారు. నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితిని సమీక్షించారు. సంస్థాగత విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపైనా చర్చ జరిగింది. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు.

# జి పి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు యాదయ్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్, ఆగస్ట్ 07:**కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఉమ్మెత్తల గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న జిపి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులుటాక్టర్ డ్రైవర్ యాదయ్య పై అకారణంగా దాడి చేసిన కబీర్ భూషయ్యా కబీర్ వీరేశంలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న సందర్భంగా సహకరించేది పోయి వ్యక్తిగత కారణాలతో దూషించడం దాడి చేయడం గాయపరచడం సరైనది కాదు అని ఆయన
అన్నారు పంచాయతీ కార్మికులు ఉంటేనే గ్రామపంచాయతీలు పరిశుభ్రంగా ఉంటాయని వారే లేకుంటే ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని అది గమనించుకోవాల్సిన అవసరం గ్రామీణ ప్రజానీకానికి ఎంతైనా ఉందని ఆయన సూచించారు అధికారులు కూడా పంచాయతీ కార్మికుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని అది మానుకోవాలని అధికారులు నాయన కోరారు ముట్పూర్ గ్రామంలో కూడా పంచాయతీ కార్మికుడు ముక్కిడి శీను పై ఇలాంటి ఘటన నేజరిగిందని పంచాయతీ పరిధిలో మాట్లాడి పరిష్కరించారని ఆయన పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ పనులు చేయడానికి ఉన్నారు కానీ వ్యక్తిగతమైన పనులు చేయడానికి కాదు అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు మరోసారి పంచాయతీ కార్మికులపై దాడులు చేసిన దౌర్జన్యం చేసిన తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు బ్యాగరీ యాదయ్య
జిపి యూనియన్ మండల అధ్యక్షులుతలపై బలమైన గాయం అయిందని ఆయన కోల్కోడానికి సమయం పడుతుందని కావున కోల్కు కున్నంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులు యాదయ్యకు సెలవుతో కూడినవేతనంతో
పాటు వైద్య ఖర్చులు అన్నీ కూడా భరించాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొందుర్గు మండల సమితి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో
స్థానిక పోలీస్ స్టేషన్లో జందార్ శ్రీనివాస్ గారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భాగాల నరసింహ జిపియూనియన్ మండల గౌరవ అధ్యక్షులు గోపి గద్ద యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి పామిడి జంగయ్య ప్రచార కార్యదర్శి చింతలపల్లి జంగయ్య ఉపాధ్యక్షులు సి యాదయ్య ఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్‌లో కొత్త రోడ్డుపై మట్టి పేరుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు



**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి :** కాప్రా డివిజన్‌లోని కాల్ పబ్లిక్ స్కూల్ వెనుక, బాలాజీ నగర్ ప్రాంతంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డుపై వర్షాల కారణంగా పక్కన వేసిన మట్టి కొట్టుకువచ్చి రోడ్డంతా పేరుకుపోయింది. దీంతో ద్విచక్ర వాహన దారులు జారిపడే ప్రమాదం ఏర్పడగా, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి, రహదారిని శుభ్రపరచడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గద్దర్‌కు ఘన నివాళి



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** ప్రజా యుద్ధనౌక, ప్రజాకవి గద్దర్ మూడో వర్ధంతి సందర్భంగా గురువారం రవీంద్రభారతిలో నిర్వహించిన స్మారక సభలో ప్రముఖులు, కళాకారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గద్దర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగించిన ఉద్యమాలను వక్తలు స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభలో ప్రముఖులు, కళాకారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు,
ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పంజాబ్‌లో ఉగ్ర కుట్ర భగ్నం..

**– ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసన టార్గెట్**
**– తొమ్మిది మంది అరెస్ట్**
**– నలుగురు యువకులు కూడా అదుపులో**

**ఆదాబ్ సైబరాబాద్, న్యూ ఢిల్లీ :** పంజాబ్ పోలీసులు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ఉగ్ర కుట్రను భగ్నం చేసినట్లు ప్రకటించారు. అమృత్‌సర్‌లో రెండు వేర్వేరు మాడ్యూళ్లకు చెందిన మొత్తం తొమ్మిది మంది అనుమానితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరిలో నలుగురు యువకులు కూడా ఉన్నారని వెల్లడించారు.



నిందితుల వద్ద బాటిల్ బాంబులు, పిస్టళ్లు, తూటాలు అలాగే ఇతర అనుమానాస్పద వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ముఠా పాకిస్థాన్‌లో ఉన్న హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు పనిచేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఈ మాడ్యూళ్లలో ఒకటి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసన సందర్భంగా దాడికి పాల్పడాలని యోచించినట్లు ఆరోపించారు. అయితే అక్కడ అమల్లో ఉన్న కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, భద్రతా సంస్థల అప్రమత్తత కారణంగా ఆ కుట్ర విఫలమైందని వెల్లడించారు. ఈ కేసులో విదేశీ నిధుల ప్రవాహం, స్థానిక సహాయకుల పాత్ర, ఆయుధాల సరఫరా మార్గాలు, ఇతర అనుమానితుల ప్రమేయంపై పోలీసులు విస్తృత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మూసీ తరంగాలు సింహవాహిని శతకం ఆవిష్కరణ

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** మూసీ నది ప్రాశస్త్యంతో పాటు ఆషాఢ బోనాల ఉత్సవాల వైభవాన్ని సమన్వయం చేస్తూ ప్రముఖ జర్నలిస్ట్, కవి వరకాల యాదగిరి రచించిన "మూసీ తరంగాలు -- సింహవాహిని శతకం" పద్య సంకలనాన్ని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, మూసీ పునర్జీవన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. వెంకట నరసింహారెడ్డి ఆవిష్కరించారు.శుక్రవారం మాసాబ్‌ట్యాంక్‌లోని మూసీ పునర్జీవన సంస్థ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఈ. వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ, గోల్కొండలో ప్రారంభమయ్యే బోనాల ఉత్సవాల నుంచి బల్కంపేట రేణుక ఎల్లమ్మ కళ్యాణం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయాల వరకు నెలరోజుల పాటు జరిగే బోనాల వైభవాన్ని రచయిత అద్భుతంగా ఆవిష్కరించారని అన్నారు. బోనాల సంస్కృతితో పాటు ఒకప్పుడు హైదరాబాద్ ప్రజల జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రవాహాన్ని, దాని చారిత్రక ప్రాధాన్యతను కూడా పద్యరూపంలో చక్కగా ప్రతిబింబించారని కొనియాడారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం చేపట్టిన మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమాల ప్రాధాన్యతను కూడా ఈ శతకంలో ఆకర్షణీయంగా వివరించారని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో సంప్రదాయ తెలుగు పద్య సాహిత్యానికి ఈ గ్రంథం విలువైన తోడ్పాటని అభినందించారు.
ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి మాట్లాడుతూ, సీనియర్ జర్నలిస్ట్ వరకాల యాదగిరి వార్తలు, వ్యాసాలతో పాటు పద్య సాహిత్యంలోనూ తన ప్రతిభను చాటుకోవడం అభినంద నీయమన్నారు. హైదరాబాద్ చారిత్రక వారసత్వం, బోనాల సంస్కృతి, మూసీ నది అభివృద్ధి ప్రాధాన్యతను సమన్వయం చేస్తూ రచించిన ఈ గ్రంథం పాఠకులను ఆకట్టుకుంటుందని తెలిపారు.
జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగర చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై రచయిత చేసిన పరిశోధనాత్మక రచన నేటి తరానికి విజ్ఞానదాయకంగా నిలుస్తుందని అన్నారు. సంప్రదాయ తెలుగు సాహిత్యాన్ని ఆస్వాదించే పాఠకులను ఈ శతకం విశేషంగా ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
రచయిత వరకాల యాదగిరి మాట్లాడుతూ, నాలుగున్నర దశాబ్దాలుగా మూసీ నదిని పరిశీలించిన అనుభవం, హైదరాబాద్ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై ఉన్న ఆసక్తితో ఈ గ్రంథాన్ని రచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూసీ పునర్జీవన సంస్థ డైరెక్టర్ విష్ణువర్ధన్ రావు, భాస్కరరావు తదితరులు పాల్గొని రచయితను అభినందించారు.

# నూతన జిల్లా అధ్యక్షుడిని కలసి అభినందించిన బీజేపీ నాయకులు



**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్--మల్కాజ్‌గిరి :** మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గిరి వర్ధన్ రెడ్డిని డాక్టర్ ఎస్. రావు నగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. గిరి వర్ధన్ రెడ్డి నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత బలోపేతం అవు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యా నర్సిరెడ్డి, అంబటి వెంకటాచలం, జీవీఎన్ రావు, ఏనుగు రాజిరెడ్డి, సందీప్ చారి, సోమేశ్ నాయుడు, దేవ గౌడ్, నర్సిరెడ్డి, మురళి, సంతోష్, బీజేవైఎం నాయకులు నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రివార్డ్ మేళా-216 మంది పోలీసు సిబ్బందికి సత్కారం

**ఆదాబ్ సైబరాబాద్, సైబరాబాద్ :** పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో రివార్డ్ మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, ఐపీఎస్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, క్రైమ్స్/ఈఓడబ్ల్యూ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, ఎస్‌వోటీ డీసీపీ శోభన్ కుమార్, ఏసీపీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మొత్తం 216 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి వారి అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా నగదు రివార్డులు అందజేశారు. వీరిలో శేరిలింగంపల్లి లా అండ్ ఆర్డర్ విభాగానికి చెందిన 46 మంది, కూకట్‌పల్లి జోన్‌కు చెందిన 70 మంది, కుత్బుల్లాపూర్ జోన్‌కు చెందిన 32 మంది, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్‌వోటీ)కు చెందిన 18 మంది, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్)కు చెందిన 43 మంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన 7 మంది ఉన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన




కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, అవార్డు గ్రహీతలను అభినందిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో, వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాల నివారణ, ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతికత, సీసీటీవీ ఫుటేజీ విశ్లేషణ, డిజిటల్ సాధనాలను సమర్థంగా వినియోగించి వేగంగా



కేసులను ఛేదించాలని సూచించారు.అలాగే నేరస్తులు, నేరాల ధోరణులు, ఛేదించిన కేసులకు సంబంధించిన సమగ్ర డేటాబేస్‌ను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. గతంలో ఛేదించిన కేసులను అధ్యయనం చేసి నేరస్తుల పని విధానాన్ని (మోడస్ ఆపరెండీ) అర్థం చేసుకోవడం ద్వారా దర్యాప్తు నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. చివరగా విశిష్ట సేవలు అందించిన పోలీసు సిబ్బందికి రివార్డులు ప్రదానం చేసి, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుండాలని కమిషనర్ ఆకాంక్షించారు.

# వైన్సులు బార్లు బంద్

**– బోనాల సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షలు**
**– మద్యం దుకాణాలు తాత్కాలికంగా మూసివేయాలని కమీషనర్ ఆర్డర్**



GOVERNMENT OF TELANGANA
POLICE DEPARTMENT

Office of the
Commissioner of Police
Cyberabad.

RC.No.LB2/517/Notification/Cyb/2026 Dt: .08.2026

NOTIFICATION

In exercise of the powers vested in me under section 20 Telangana State Excise Act, 1968, I Dr. M. Ramesh, IPS., Commissioner of Police, Cyberabad, do hereby order in interest of public peace and tranquility that the Wine/Toddy Shops and Bars attached to Restaurants (Excluding Bars in Star Hotels and Registered Clubs) in the limits of Kukatpally, Allapur, Raidurgam, Jeedimetla, Medchal and Chandanagar Police Stations of Cyberabad Police Commissionerate, shall remain closed **on 09.08.2026 between 10:00 hours to 22:00 hours on account of "Bonalu Festival Celebrations"**

Yours faithfully,

Commissioner of Police,
Cyberabad.

**ఆదాబ్ సైబరాబాద్, సైబరాబాద్ :** ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వైన్ షాపులు, తాటి కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను తాత్కాలికంగా మూసివేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం--1968లోని సెక్షన్--20 ప్రకారం జారీ చేసిన ఈ నోటిఫికేషన్ మేరకు ఆగస్టు 9, 2026 (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి.ఈ ఉత్తర్వులు కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని వైన్ షాపులు, తాటి కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లకు వర్తిస్తాయి. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు, ప్రజా శాంతి భద్రతలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పేర్కొంది.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం నిర్వహణ

**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** అణగారిన, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకం సంజీవనిలా మారిందని పలువురు నాయ కులు పేర్కొన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మే రకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాసమల్ల యా ద గిరి మాదిగ అధ్యక్షతన కుత్బుల్లాపూర్ జోనల్ ఆఫీస్ సర్కిల్‌లోని అంబేద్కర్ సముదాయంలో ఆరోగ్యశ్రీ సాధన ది నోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ.. 2004 ఆగస్టు 7న గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా శస్త్రచికిత్సలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమం ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం రూపుదిద్దుకుందని




అన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం నాణ్యమైన వైద్య సేవలు పొందుతున్నారని కొనియాడారు.ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అనే రెండు ప్రధాన హక్కులను సమర్థవంతంగా అమలు చేస్తే పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిలువేరు శ్రీనివాస్ మాదిగ, సీనియర్ నాయకులు, మాదిగ మహిళా సమాఖ్య మాజీ జిల్లా అధ్యక్షురాలు నడిమిదొడ్డి సలోమి, యువసేన మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇష్టం రమేష్ మాదిగ, వేల్పుగొండ రాజేష్ పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆశాడమాషా గోరింటాకు ఉత్సవాలు జరుపుకున్న ఊరట్టం ఆశ్రమ ఉన్నత పాఠశాల

**– ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**తెలుగు మసాలాలో నాలుగవ మాసం అయినా ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనేది సంప్రదాయం. ఈ గోరింటాకు పెట్టుకోవడం వలన వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధులు రాకుండా మన ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఆధ్యాత్మికం చెప్తుంది కాబట్టి గౌరీ దేవికి ఇష్టమైన గోరింటాకు ప్రతి ఒక్కరు పెట్టుకోవాలి అని ఊరట్టం పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు

# జవహర్ నగర్‌లో అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయి పరిశీలన శివాజీ నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ : జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం శివాజీ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ప్రారంభించారు. స్థానిక ప్రజల ఎన్నో రోజుల సమస్యకు పరిష్కారం లభించేలా ఈ పనులు చేపట్టడం సంతోషకరమని ఆయన తెలిపారు.

అలాగే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసి, మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపర్చేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా బోనాల వేడుకలు



ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:తెలంగాణ రాష్ట్ర పండుగగా ఆషాఢమాసంలో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల వేడుకలను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట్ ప్రాంగణంలోని భువనేశ్వరీ మాత ఆలయంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ అధికారులు, సిబ్బంది కార్యాలయం నుంచి ఆలయం వరకు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు.అనంతరం మహిళా ఉద్యోగులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# మహిళల భద్రతే లక్ష్యం.. సహచరి కార్యక్రమంతో అవగాహన జవహర్‌నగర్‌లో 70 మందికిపైగా మహిళలతో పోలీసుల సమావేశం



ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ : మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో, పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "సహచరి" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోజ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 70 నుంచి 80 మంది సహచరి సభ్యులు పాల్గొన్నారు. సదస్సులో పోలీస్ స్టేషన్ పనితీరు, మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలు, మానవ అక్రమ రవాణా నివారణ, సైబర్ మోసాల పట్ల అప్రమత్తత, "నేను సైతం--2.0" కార్యక్రమంపై అధికారులు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్--112 సేవలను వినియోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి అదనపు డీసీపీ (ఎస్ఓటీ) ఎన్. నరసింహారెడ్డి, జవహర్‌నగర్ డివిజన్ ఏసీపీ చక్రపాణి, జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్, డబ్ల్యూఎస్ఐ ఎం. మౌనిక, షీ టీమ్స్ ఎస్ఐ మల్లేష్, జవహర్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణ్‌తో పాటు పోలీసు సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళలు చురుకుగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# రంగారెడ్డి రూరల్ జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షుడు విట్యాల నర్సింహ కి ఘన సన్మానం



ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 07:బిజెపి ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ మండలం,కిషనగర్ గ్రామానికి చెందిన విట్యాల నర్సింహ రంగారెడ్డి రూరల్ జిల్లా ఎస్సిమోర్చ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చ నాయకుడు శివ శంకర్ ఫరూఖ్ నగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్ సీనియర్ నాయకులు నరేష్, రమేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆదాబ్ సైబరాబాద్ , మల్కాజిగిరి : ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన పోరాటమే కారణమని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. మల్కాజిగిరి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద గురువారం ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమ ఫలితంగానే ఆరోగ్యశ్రీ పథకం అమలులోకి వచ్చిందన్నారు. చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు అందించాలనే డిమాండ్‌తో సాగిన ఉ



ద్యమానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్పందించారని గుర్తు చేశారు. అనంతరం ఈ తరహా వైద్య సేవలు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ రూపంలో విస్తరించాయని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రతి పేదవారికి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందేలా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకుడు కేశపాగా రాంచందర్ మాదిగ, రాష్ట్ర నాయ కులు బచ్చలకూర స్వామి మాదిగ, అంజి మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, జిల్లా నాయకుడు బత్తిని శివ మాదిగ, వీహెచ్‌పీఎస్ నాయకుడు వినయ్ మాదిగతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్లపల్లి చెరువు సుందరీకరణ పనులకు వేగం

- పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఆదాబ్ సైబరాబాద్, కాప్రా : చర్లపల్లి చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. చెరువు పరిసరాల్లో చేపడుతున్న నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థ, సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. చెరువును ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు వాకింగ్ ట్రాక్, పచ్చదనం, విద్యుద్దీపాలు, పరిశుభ్రత తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో చెరువుల పరిరక్షణ, సుందరీకరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.



చర్లపల్లి చెరువు అభివృద్ధి పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన పర్యావరణం, వినోద వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ పర్యటనలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన హెచ్ఐవి /ఎయిడ్స్

- తెలంగాణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి

అదబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 07:గురువారం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని తను తెలంగాణ రాష్ట్ర హెచ్ఐవి/ఎయిడ్స్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి సందర్శించారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ మరియు టెస్టింగ్ సెంటర్ డాక్టర్ జయలక్ష్మి సడన్ విజిట్ చేశారు. ఇక్కడ ల్యాబ్ లో గర్భవతులకు మరియు జనరల్ పేషెంట్లకు చేస్తున్న హెచ్ఐవి /ఎయిడ్స్ పరీక్షలను పరిశీలించారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షలకు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరికి హెచ్ఐవి పరీక్ష తప్పకుండా చేయాలని తెలియజేశారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చినప్పుడు, పేషెంట్ కు మాత్రమే ఇన్ఫర్మేషన్ ఇచ్చి, ఆ పాజిటివ్ ఇన్ఫర్మేషన్ గోప్యంగా ఉంచాలని చెప్పారు. గర్భవతులకు పాజిటివ్ వచ్చినప్పుడు వారికి తగిన చికిత్స అందించినట్లయితే తల్లి మరియు బిడ్డ క్షేమంగా ఉంటారని తెలియజేశారు.



హెచ్ఐవి పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించి రిపో ర్టులను, రిజిస్టర్లు కచ్చితంగా మైంటైన్ చేయాలని తెలి యజేశారు. ల్యాబ్ టెక్నీషియన్ లతో మాట్లాడుతూ పరీక్షలు ఎలా చేస్తున్నారు , ఏ విధంగా రిపోర్ట్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. మరియు ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ సెంటర్లో ఉన్న కౌన్సిలర్ శ్యామ్ తో మాట్లాడి అతని యొక్క రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్లలో నెల నెల కన్సాలిడేషన్ రిపోర్ట్స్ కచ్చితంగా రాయాలని కౌన్సిలింగ్ శ్యామ్ కు తెలియజేశారు. హెచ్.ఐ.వి. పాజిటివ్ గలిగిన వ్యక్తులు మందుల కోసం వచ్చిన వారితో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడి, వారికి మందులు నెల నెల ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాజిటివ్ కేసుల అందరికీ తప్పకుండా నెల నెల మందులు అందజేయాలని కచ్చితంగా డాక్టర్ జయలక్ష్మి తెలియచేశారు. రిజిస్టర్లు అన్నీ ఆఫ్ లైన్ మరియు ఆన్లైన్లో హెచ్.ఐ.ఎమ్.ఎస్ పోర్టల్ లో ఖచ్చితంగా ఎంటర్ చేయాలని చెప్పారు. మంత్లీ టూర్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని, ఐ రిస్క్ ఏరియా ఉన్న దగ్గర మెడికల్ క్యాంపులు నిర్వహించి అక్కడ హెచ్ఐవి /ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించాలని డాక్టర్ జయలక్ష్మి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా హెచ్.ఐ.వి ప్రోగ్రాం మేనేజర్ నరేందర్, సూపర్వైజర్ రమేష్ మరియు ఐ.సి.టి.సి కౌన్సిలర్ శామ్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

- పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో

ఆదాబ్ సైబరాబాద్ , కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉమ్మడి గాజులరామారం డివిజన్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం ముఖ్య సలహాదారు, జీహెచ్ఎంసీ 129వ సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో



చేనేత కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని సూచించిన ఆయన, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల ప్రత్యేకత, నాణ్యత, భారతీయ వారసత్వాన్ని ప్రతిబింబించే గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గాజులరామారం పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ మచందర్, ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, ఉపాధ్యక్షులు బద్రి, ఆవిడపు సతీష్, కార్యదర్శులు మోకుల శంకర్, గోంటెల శ్రీనివాస్, కుల పెద్దలు ఆంజనేయులు, దామోదర్, ఈశ్వర్ ప్రసాద్, సాయి కిరణ్, దేవరపల్లి యాదగిరి తదితరులు పాల్గొని జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# అటెంప్ట్ టు మర్డర్ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

- నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం: ఏసీపీ చక్రపాణి


ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ : జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అటెంప్ట్ టు మర్డర్ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ చక్రపాణి వివరాలు వెల్లడించారు.పోలీసుల కథనం ప్రకారం, యాప్రాల్‌కు చెందిన ఎం. సుధీర్ కుమార్ (28)పై గత విభేదాల నేపథ్యంలో నిందితుడు సందీప్ కుమార్ అలియాస్ కుట్టు తన ఇద్దరు సహచరులతో కలిసి ఇనుపరాడుతో దాడి చేశాడు. గాయపడిన సుధీర్ కుమార్ వాంగ్మూలం ఆధారంగా జవహర్‌నగర్ పోలీసులు క్రైమ్ నెం.1127/2026, సెక్షన్ 109(1) రీడ్ విత్ బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు.




దర్యాప్తులో భాగంగా నిందితులు పారిపోతుండగా యాప్రాల్ చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకోవడంతో, దాడికి ఉపయోగించిన ఇనుపరాడును స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించారు. ఘటనకు సంబంధించిన ఇతర ఆధారాలను కూడా పోలీసులు సేకరించారు.ఈ అరెస్టు ప్రక్రియను జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎస్ఐ బి. రాము మరియు సిబ్బంది సీనియర్ అధికారుల పర్యవేక్షణలో చేపట్టారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ, జవహర్‌నగర్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీషీట్లు కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఏవైనా వివాదాలు లేదా నేర ఘటనలు ఎదురైతే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# భూమి కోల్పోయిన బొజ్జమ్మకు న్యాయం జరగాలి: మోసపోయిన వృద్ధురాలి ఆవేదన!

ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 07:కంటికి రెప్పలా చూసుకుంటారని నమ్మితే.. నట్టేట ముంచారు!వృద్ధాప్యంలో అండగా ఉంటారనుకుంటే..ఆస్తిని కాజేసి అన్యాయం చేశారు! కన్నకూతురు,మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా చెందాలని రాసిచ్చిన గిఫ్ట్ డీడ్ భూమిని, ఓ మనవడి భార్య గుట్టుచప్పుడు కాకుండా తన పేరిట మార్చేసుకున్న ఉదంతం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెలుగుచూసింది. బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నమ్మకమే శాపమైంది!వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ, భర్త వెంకటయ్యల పెద్ద కుమార్తె కలమ్మ కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించింది.ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు (నలుగురు సంతానం) ఉన్నారు. తల్లిలేని ఆ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే తన చిన్న కుమార్తె నాగమణి, మనవరాళ్లు పద్మ, రజిత, మనవళ్లు శేఖర్, రవిలు వృద్ధాప్యంలో తనను బాగా చూసుకుంటారని బొజ్జమ్మ నమ్మింది. ఆ నమ్మకంతోనే తన పేరుపై ఉన్న సర్వే నంబర్ 54 లోని 8 ఎకరాల పట్టా భూమిని వారందరికీ గిఫ్ట్ డీడ్ ద్వారా రాసిచ్చింది.తెలియకుండా రిజిస్ట్రేషన్..విక్రయాలు!అయితే, బొజ్జమ్మ నమ్మకాన్ని చిన్న మనవడు రవి భార్య సునీత వమ్ము





చేసింది.వృద్ధురాలికి తెలియకుండానే ఆ 8 ఎకరాల భూమిని పూర్తిగా తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంది.అంతటితో ఆగకుండా అందులో కొంత భూమిని అప్పటికే విక్రయించేసింది.అంతేకాకుండా, పెద్ద మనవడు శేఖర్ పేరుపై ఉండాల్సిన భూమిని కూడా తన పేరిట మార్చుకుని, విక్రయించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని బాధితురాలు ఆరోపించింది.అధికారులు స్పందించి న్యాయం చేయాలి!తన ఆస్తి తన పిల్లలందరికీ సమానంగా దక్కాలనే ఉద్దేశంతోనే ఇచ్చానని, కానీ ఇలా మోసపూరితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం అన్యాయమని బొజ్జమ్మ కన్నీరుమున్నీరైంది. తన కుమార్తె నాగమణి, మనవరాళ్లు పద్మ, రజితలకు ఈ భూమిలో సమాన హక్కులు, భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేస్తోంది. తన అనుమతి లేకుండా అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్లు, విక్రయాలపై ఉన్నతాధికారులు చట్టపరంగా సమగ్ర విచారణ జరపాలని వేడుకుంటోంది. తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుని, తన భూమిని తనకు లేదా తన చట్టబద్ధమైన వారసులకు అప్పగించి న్యాయం చేయాలని అధికారులను కోరుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు రైతులు, బొజ్జమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ స్వామి వర్మ సేవలు ఆదర్శనీయం

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**విజయనగరం: ఆగస్టు 7,**




పల్లవ రాజుల వారసులు, అగ్నికుల క్షత్రియుల జాతిపితమహులు, ఆయుర్వేద వైద్యులు పొన్నమండ లక్ష్మణ స్వామి వర్మ సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్ష్మణ స్వామి వర్మ జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. నౌక వాణిజ్య కేంద్రంగా ప్రసిద్ధి చెందిన కురంగరేశ్వరపురంలో జన్మించిన లక్ష్మణ స్వామి వర్మ అగ్నికుల క్షత్రియుల జీవితాల్లో మార్పు కోసం వారి అభివృద్ధి కోసం ఎంతగానో శ్రమించారన్నారు. 1890 సంవత్సరంలో 120 రకాల ఆయుర్వేద ఔషధాలు తయారుచేసి ఇండోనేషియా, జావా, ఆఫ్రికా వంటి దేశ విదేశాలకు సరఫరా చేయడంతో పాటు పేద రోగులకు ఉచిత వైద్య వసతులు ఏర్పాటు చేసిన మహానీయుడు లక్ష్మణస్వామి వర్మ అని మంత్రి కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సంఘ ఏర్పాటుతోపాటు, అగ్నికుల దీపిక అనే సొంత ముద్రాలయంతో పత్రికలను ప్రచురించి అగ్నికుల క్షత్రియుల పూర్వ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను దశ దిశలా చాటి చెప్పారని అన్నారు. లక్ష్మణ స్వామి వర్మ జీవితం అన్ని వర్గాల వారికి ఆదర్శనీయమని, నేటి యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసుల నాయుడు, ఇందుకూరి రఘురాజు లతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో వైద్య కళాశాల పనులు పూర్తి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**విజయనగరం, ఆగస్ట్ 07:**



త్వరలో ప్రభుత్వ వైద్య కళాశాల పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆయన కలెక్టరేట్ వద్ద శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం వల్ల నాబార్డు ఫండ్స్ మురిగిపోయాయని చెప్పారు. ప్రస్తుతం సాస్కి ఫండ్స్‌తో కొత్తగా పనులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి గట్టిగా కృషి చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే చాలా వరకు పనులు పూర్తవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజ్ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న సర్వజన ఆసుపత్రిని కూడా ప్రభుత్వ ఆసుపత్రిగా కొనసాగించే దిశగా ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్తున్నామని మంత్రి వివరించారు. మంత్రి తో బాటు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు కూడా ఉన్నారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్ బదిలీలు.. 22 మంది అధికారులకు కొత్త బాధ్యతలు

**విజయనగరం, ఆగస్ట్ 07:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థలో కీలక మార్పులు చేపట్టింది. మొత్తం 22 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ, కొత్త పోస్టింగ్‌లను కేటాయించింది. పర్యాటకం, పాఠశాల విద్య, రవాణా, ఆరోగ్యం, హౌసింగ్, టీటీడీ, వీఎమ్ఆర్‌డీఏ, ఏపీ టూరిజం తదితర కీలక శాఖల్లో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.ఎవరికి ఏ బాధ్యతలంటే.?పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా రావత్ నియమితులమవ్వగా.. పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా శ్యామలరావు, రవాణా శాఖ కార్యదర్శిగా కోన శశిధర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. రానున్న గోదావరి పుష్కరాల కోసం సురేశ్ కుమార్, భరత్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించింది ప్రభుత్వం. తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా ఎం.జయకృష్ణ, ఏపీఎస్‌ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ నియమితులయ్యారు.ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతల నుంచి ఆమ్రపాలిని రిలీవ్ చేసిన ప్రభుత్వం.. ఆమెను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అలాగే.. తేజ్ భరత్, బి.అనిల్ కుమార్ రెడ్డిలను కూడా జీఏడీకి రిపోర్ట్ చేయాలని సూచించింది. పి.రవి సుభాష్‌కు ఏపీటీడీసీ ఎండీగా బాధ్యతలప్పగించింది. ఇక.. పురావస్తు శాఖ కమిషనర్‌గా ముత్యాలరాజు, ఆరోగ్య శాఖ కమిషనర్‌గా చక్రధర్ బాబుకు అదనపు బాధ్యతలు, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్‌గా అరుణ్ బాబు నియమితులయ్యారు. విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ కమిషనర్‌గా ప్రఖర్ జైన్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ప్రభల గోపీనాథ్, ఎన్‌టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పద్మావతి నియమితులయ్యారు. అదేవిధంగా హౌసింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా హెప్సిబా రాణి, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బి.సునీల్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.
ఈ భారీ స్థాయి ఐఏఎస్ బదిలీలతో రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. పలు ముఖ్య శాఖలకు కొత్త అధికారులను నియమించడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలో మరింత సమర్థవంతమైన పాలనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# లక్ష్యమే విజయం.. జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులకు డా. ఏ.చంద్రశేఖర్ పిలుపు

**- ఏసిఆర్స్ భృంగీ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ**

**- డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్--ఐపీఎస్ అధికారులుగా ఎదగాలని విద్యార్థులకు సూచన**




**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్:** ఏసిఆర్స్ భృంగీ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్, కళాశాల సెక్రెటరీ ఏ. ప్రమీల ము ఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని సూచించారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు పరస్పరం సోదరభావంతో మెలుగుతూ, భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధి కారులు, ప్రజాప్రతినిధులు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ బిందుప్రియ, డైరెక్టర్లు ఎం. శివప్రసాద్, కుమారస్వామి, ప్రిన్సిపల్లు మహేందర్ రెడ్డి, రమాదేవి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 'వికారాబాద్ రక్షణ నేత్రం'తో జిల్లాపై డిజిటల్ నిఘా..! భద్రతకు సీసీటీవీలే నిశ్శబ్ద పోలీసు ఎస్పీ స్నేహ మెహ్రా



**- జిల్లా వ్యాప్తంగా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల ఏర్పాటు.. ప్రతి పోలీస్ స్టేషన్‌కు సీసీటీవీ అనుసంధానం**

**- 'నేను సైతం'తో 1,796 కొత్త సీసీటీవీలు.. కీలక ప్రాంతాల్లో ఏఎన్పీఆర్, పీటీజెడ్, నైట్ విజన్ కెమెరాల ఏర్పాటు**

**- ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలోనే అత్యంత సురక్షిత జిల్లాగా వికారాబాద్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం**

**ఆదాబ్ సైబరాబాద్, వికారాబాద్ జిల్లా : వికారాబాద్:** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు నేరాల నియంత్రణ, మహిళలు, చిన్నారుల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా రూపొందించే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమం జిల్లాలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా తెలిపారు.
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటికే పరిగి, తాండూర్, చెంగోముల్, మర్పల్లి, మొమిన్‌పేట్, నవాబ్‌పేట్, కొడంగల్‌తో పాటు ఇతర పోలీస్ స్టేషన్లలో ఆధునిక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఇదే తరహాలో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేసి, వాటిని సీసీటీవీ నిఘా వ్యవస్థతో అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది.జిల్లాలో సీసీటీవీ కవరేజీని గణనీయంగా విస్తరించేందుకు "నేను సైతం" కార్యక్రమం ద్వారా ఈ ఏడాది 1,040 సీసీటీవీ కెమెరాలు, ప్రజల భాగస్వామ్యంతో మరో 756 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. దీంతో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల సంఖ్య 1,796కు చేరిందన్నారు.
ప్రతి పోలీస్ స్టేషన్ తమ పరిధిలో సీసీటీవీ విస్తరణకు స్పష్టమైన లక్ష్యాలతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా ఎస్పీ ఆ దేశించారు. జిల్లాలో పనిచేస్తున్న దాదాపు అన్ని సీసీటీవీ కెమె రాలకు జియో-ట్యాగింగ్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలిపారు.నేరాల నియంత్రణను మరింత పటిష్ఠం చేసేందుకు జిల్లాలోని ప్రధాన కూడళ్లు, జాతీయ, రాష్ట్ర రహదారులు మరియు ఇతర సున్నిత ప్రాంతాల్లో 20 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్పీఆర్) కెమెరాలతో పాటు అత్యాధునిక పీటీజెడ్ (పాన్-టిల్ట్-జూమ్), నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.సీసీటీవీ కెమెరాలు నేరాల దర్యాప్తుకు మాత్రమే కాకుండా, నేరాల నివారణ, అనుమా నాస్పద వ్యక్తులు, వాహనాల గుర్తింపు, రోడ్డు ప్రమాదాలు, చోరీలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విచారణలో కీలక ఆధారాలుగా పనిచేస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు.
గ్రామాలు, పట్టణాలు, ప్రార్థనా మందిరాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులు, అపార్ట్‌మెంట్ సముదాయాలు తదితర ముఖ్య ప్రదేశాల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే "నేను సైతం" కార్యక్రమంలో ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని, భద్రమైన వికారాబాద్ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. "సీసీటీవీ కెమెరా అనేది కేవలం ఒక పరికరం కాదు.. ప్రజల భద్రత కోసం 24 గంటలు అప్రమత్తంగా పనిచేసే నిశ్శబ్ద పోలీసు అధికారి. ప్రజల సహకారంతో వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే అత్యంత సురక్షిత జిల్లాగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా స్పష్టం చేశారు.

# దశాబ్దాల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

**- గరుడబిల్లి నుంచి నెలివాడ జంక్షన్ సిసి రోడ్డు ప్రారంభం**

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**గజపతినగరం, ఆగస్టు 7,**

నియోజకవర్గంలోని బొండపల్లి మండలం గరుడ బిల్లి ప్రజల దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చటం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన గరుడబిల్లి నుంచి నెలివాడ జంక్షన్ సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రహదారి లేక వేరే దారి నుండి రాకపోకలు సాగించే గరుడబిల్లి ప్రజల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ చిత్తశుద్ధితో రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి 50 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా అభివృద్ధి చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే గ్రామస్తుల కోరిక మేరకు స్మశాన వాటిక, అంగన్వాడి కేంద్రం పనులు చేపట్టడంతో పాటు, గ్రామంలో వి బి జి రాంజీ పథకంలో పుంత రోడ్లు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2014- 2019 సమయంలో సైతం నియోజకవర్గాన్ని నాటి శాసనసభ్యులు కొండపల్లి అప్పలనాయుడు గారు అభివృద్ధి పరచడం



జరిగిందన్నారు. ప్రస్తుత కారణంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కూటమి కార్యకర్తపై ఉందని మంత్రి కొండపల్లి సూచించారు. రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారి సేవలను కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలుకుతూ ముందుకు సాగుతున్న నాయకుడు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, మండల పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చం నాయుడు, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, బుజ్జి రాజు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

శనివారం,
ఆగస్టు 08, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# దేశ ప్రజలంతా చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని కోరిన ప్రధాని మోదీ

ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస వీడియోస్?తో ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్న ప్రధాని నరేంద్ర మోదీ, తాజాగా మరో వీడియో పోస్ట్ చేశారు. ఇప్పటికే పోస్ట్ చేసిన వీడియోలకు భిన్నంగా ఈసారి స్పెషల్‌గా నడుస్తూ మాట్లాడుతూ కనిపించారు. ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, గురువారం రాత్రి స్పెషల్ వీడియో పోస్ట్ చేశారు. దేశ ప్రజలంతా చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అంతే కాదు, నెటిజన్లు గెట్ రెడీ విత్ మీ వీడియోలను షేర్ చేయాలని కోరారు. ఆ సమయంలో జెన్ జీ లాంగ్వేజ్?ను ఉపయోగించడం గమనార్హం.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా, ప్రధాని మోదీ దేశంలోని సాంప్రదాయ కళానైపుణ్యాన్ని, స్థానిక నేతలను ప్రోత్సహించడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్? ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ చేనేత ఉత్పత్తుల వైవిధ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో, మోదీ గురువారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఈ క్రియేటివ్ ఆన్‌లైన్ క్యాంపెయిన్ ప్రారంభించారు."ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం. మన దేశ చేనేత ఉత్పత్తుల వైవిధ్యాన్ని పాపులర్ చేద్దాం. మీకు నచ్చిన చేనేత ఉత్పత్తులతో చేసిన జీఆర్?డబ్ల్యూఎం వీడియోలను సోషల్ మీడియాలో షేర్?చేయండి. హ్యాష్‌ట్యాగ్‌ని ఉపయోగించడం మర్చిపోకండి" అని మోదీ అన్నారు. తన టేబుల్‌పై ఉంచిన కండువాల్లోంచి కాషాయ రంగు కండువా తీసుకొని తన భుజంపై వేసుకుంటూ మాట్లాడారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో మోదీ చేసిన ఈ వీడియో వైరల్ అవుతోంది.రాష్ట్రపతి భవన్‌లో వేడుకలుకేంద్ర జౌళి శాఖ (మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్) ఆగస్టు 7న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోంది. దీని ప్రధాన గుర్తించడం, భారత చేనేత వారసత్వాన్ని ప్రదర్శించడం. జౌళి శాఖ అధికారిక ప్రకటన ప్రకారం, ఈ వేడుకలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరవుతారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంత్ కబీర్ హ్యాండ్లూమ్ అవార్డు గ్రహీతలు, జాతీయ చేనేత అవార్డు గ్రహీతలు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరవుతారు. అవార్డుల ప్రదానం2025 సంవత్సరానికిగాను 3 సంత్ కబీర్ హ్యాండ్లూమ్ అవార్డులు, 19 నేషనల్ హ్యాండ్లూమ్ అవార్డులతో కలిపి మొత్తం 22 అవార్డులను చేనేత కార్మికులకు అందజేస్తారు. అవార్డు గెలుచుకున్న చేనేత వస్త్రాల ప్రదర్శనతో పాటు, సాంప్రదాయ 'కాని', వాల్ హ్యాంగింగ్ నేత ప్రక్రియలను ఇక్కడ ప్రత్యక్షంగా ప్రదర్శిస్తారు. అలాగే భారతదేశ విభిన్న చేనేత సంప్ర దాయాలను ప్రతిబింబించే నాలుగు ప్రత్యేక స్మారక తపాలా స్టాంపులను ఈ సందర్భంగా విడుదల చేయనున్నారు. "ఎర్త్?. రూట్?.థ్రెడ్- ఆల్? డైయిడ్ హ్యాండ్లూమ్ టెక్స్?టైల్స్? ఆఫ్ సెంట్రల్ ఇండియా", "హ్యాండ్లూమ్ అవార్డ్స్ బుక్ 2025" అనే రెండు ముఖ్యమైన పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. ఈ ప్రధాన వేడుకలతో పాటు దేశవ్యాప్తంగా ప్రదర్శనలు, డిజైనర్ సదస్సులు (కాన్‌క్లేవ్‌లు) కూడా



# మంత్రి లోకేశ్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు.

**న్యూఢిల్లీ:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విజయనగరం చేనేత కార్మికులు రూపొందించిన ప్రత్యేక వస్త్రాలను ప్రధానికి కానుకగా ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కళాకారుల నైపుణ్యాన్ని, వారి సేవలను మోదీ అభినందించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రస్తావనకు వచ్చింది. ఆ కార్యక్రమం ఎంతో అద్భుతంగా నిర్వహించారని ప్రధాని ప్రశంసించారు.అలాగే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు ప్రధాని. మంత్రి లోకేశ్‌కు ఆర్గనైజేషన్ స్కిల్స్ బాగున్నాయని ఆయన కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు క్రమశిక్షణను కూడా మోదీ కొనియాడారు. సమావేశాల సమయంలో ఎంపీ కలిశెట్టి రోజూ పార్లమెంట్‌కు సైకిల్‌పై వస్తుండటాన్ని తాను గమనించానని, ప్రజాప్రతినిధిగా ఆయన క్రమశిక్షణ కలిగిన నాయకుడని



అభినందించారు. ఈ భేటీలో ఎంపీ కుమార్తె కలిశెట్టి నిఖిల కూడా పాల్గొన్నారు. ప్రధాని పాలనను భారత్‌తో పాటు విదేశాల్లోని జెన్-జీ ) తరం గర్వంగా భావిస్తోందని ఆమె తెలిపారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని నిఖిల చెప్పగా.. ఆమె మాటలతో ప్రధాని మోదీ ఏకీభవించారు. వారి భేటీ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవం నేపథ్యంలో దేశ ప్రజలు, చేనేత కార్మికులకు ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసు.. సీబీఐ చార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసుకు సంబంధించి సీబీఐ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. చార్జ్‌షీట్‌లోని వివరాల మేరకు.. నీట్ పేపర్ లీకేజీ వెనుక 'యాష్ యాదవ్' కీలక పాత్ర పోషించినట్లు సీబీఐకి ఆధారాలు లభ్యమయ్యాయి. యాష్ యాదవ్ విద్యార్థుల నుంచి సెక్యూరిటీగా ఒరిజినల్ సర్టిఫికెట్లు, సైన్ చేసిన ఖాళీ చెక్కులు వసూలు చేశాడు. జైపూర్ హాస్టల్ గది నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు, సైన్ చేసిన చెక్కులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరీక్ష జరగడానికి ముందే బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ప్రశ్నపత్రాలు లీకయ్యాయి. యాష్ యాదవ్ ఫోన్‌లోని వాట్సాప్‌లో పీడీఎఫ్ ఫైళ్లు, ఫోరెన్సిక్ ఆధారాలు లభ్యమయ్యాయి. నిందితులు 'శుభమ్ మహారాష్ట్ర', 'ఏపీ బ్రోకర్' పేర్లతో సంభాషణలు సాగించారు. గురుగ్రామ్‌లోని యాష్ యాదవ్ ఇంట్లో లీకైన కెమిస్ట్రీ, బయాలజీ ప్రశ్నల ప్రింటౌట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాసిక్‌కు చెందిన శుభమ్ ఖైర్నార్ ద్వారా విద్యార్థులకు లీకైన మెటీరియల్ పంపిణీ చేసినట్లు




తేలింది.నిందితులు నాసిక్ వద్ద విద్యార్థులకు వసతి ఏర్పాటు చేసి, లీకైన పేపర్లను చదివించారు. యాష్ యాదవ్ నెట్‌వర్క్.. ఫరీదాబాద్, జమ్మూ ప్రాంతాల్లో అభ్యర్థులకు వల వేశారు. ఆడియో రికార్డింగ్స్, వాట్సాప్ చాట్లు, సీడీఆర్ (జణ=) డేటాతో పక్కా ఆధారాలను సీబీఐ అధికారులు సేకరించారు. కాగా, సీబీఐ జూలై 28వ తేదీన రౌస్ ఎవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. కోర్టు నిన్న (గురువారం) చార్జ్‌షీట్‌పై పరిశీలనను పూర్తి చేసి, నిర్ణయాన్ని రిజర్వ్‌లో ఉంచింది.

# 'నేను, బ్యాట్‌మ్యాన్ ఒకే రూమ్‌లో కనిపించలేదు కదా'

: యువతతో మరింత చేరువయ్యే ప్రయత్నంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్యమాల నుంచి వ్యక్తిగత అభిరుచుల వరకు నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. కొన్నింటికి హాస్యంగా, మరికొన్నింటికి రాజకీయంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లో ఒక నెటిజన్ "మీరు బ్యాట్‌మ్యానా?" అని ప్రశ్నించగా రాహుల్ గాంధీ ఆసక్తికరంగా స్పందించారు. "నన్ను, బ్యాట్‌మ్యాన్?ను ఇద్దరినీ ఒకే గదిలో ఎవరూ చూడలేదు కదా" అంటూ చమత్కరించారు. ఆ కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విద్యార్థుల నిరసనల గురించి అడిగిన ప్రశ్నకు స్పందించిన రాహుల్ గాంధీ, విద్యార్థులు ఏమి చెబుతున్నారో ప్రతి ప్రభుత్వం వినాల్సిన బాధ్యత ఉందన్నారు.'కొత్త ప్రధానిని చూపించిన మిడ్ నైట్ వీడియోస్'ఇటీవల జరిగిన విద్యార్థుల ఆందోళనల్లో తనకు నచ్చిన మీమ్ ఏదన్న ప్రశ్నకు ప్రధాని నరేంద్ర మోదీపై వ్యంగ్యంగా స్పందించారు. "అర్ధరాత్రి ప్రధానమంత్రి నివాసం నుంచి వచ్చిన



వీడియోలే ఉత్తమమైనవి. అవి ఆందోళనలో ఉన్న కొత్త ప్రధానమంత్రిని చూపించాయి" అని వ్యాఖ్యానించారు. లైవ్ సెషన్‌లో ఆయన తన తల్లి సోనియా గాంధీ పెంపుడు కుక్క 'నూరీ'ని కూడా ప్రేక్షకులకు పరిచయం చేశారు. "నేను డాగ్ పేరెంట్‌ను కాదు. మనం జంతువులను సొంతం చేసుకోం. అవి కూడా మనతో పాటు భూమిపై జీవించే ప్రాణులు. వాటికి ప్రేమ, గౌరవం ఇవ్వాలి" అని చెప్పారు. అనంతరం "ఇది మా అమ్మ కుక్క నూరీ. వీడియోలో చూపించినందుకు మా అమ్మ కోపపడవచ్చు. కానీ ఆ సమస్య వచ్చినప్పుడు చూసుకుంటా" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.బీజేపీలో రాహుల్ ఫేవరెట్ ఎవరంటే?"బీజేపీలో మీకు ఇష్టమైన నాయకుడు ఎవరు?" అనే ప్రశ్నకు రాహుల్ గాంధీ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ పేరును చెప్పారు. "ఆయనతో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయన చాలా కూల్. సైనిక చరిత్రపై మంచి అవగాహన ఉంది. హలో అంకుల్ అమరీందర్" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు పంజాబ్ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. తనకు ఏ తత్వశాస్త్రం ఎక్కువగా ఇష్టమన్న ప్రశ్నకు భారత రాజ్యాంగాన్ని ప్రభావితం చేసిన మహనీయుల ఆలోచనలే తనకు ప్రేరణ అని రాహుల్ గాంధీ తెలిపారు.గౌతమ బుద్ధుడు, గురు నానక్ దేవ్, బసవన్న, శంకరదేవ్, బిర్సా ముండా, పెరియార్, మహాత్మా పూలే, నారాయణ గురు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ తదితరుల పేర్లను ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని రాహుల్ గాంధీ తన ఎక్స్?లోనూ పంచుకు న్నారు. "విద్యార్థులు, జెన్-జెడ్ యువత కోసం నేను సిద్ధంగా ఉన్నాను. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏదైనా అడగండి. వీలైనన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాను" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఆయన సమాధానాలకు సంబంధించిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది. మరోవైపు, ఆగస్ట్ 8న ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమానికి ముందు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "ప్రజల గొంతుకలు ఒక్కటైనప్పుడే ఈ ప్రభుత్వం వంగుతుంది" అని అన్నారు. పేపర్ లీకులు, ఉద్యోగ నియామకాల ఆలస్యం, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వం బాధ్యత వహించలేదని ఆరోపించారు. "దేశంలో అత్యధికంగా యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నగరాల్లో ప్రయాగ్‌రాజ్ ఒకటి. ఇక్కడి ప్రతి విద్యార్థికి వ్యవస్థ నిజాయితీ కోల్పోయిందనే భావన ఉంది. మీ కష్టంలో లోపం లేదు. మీ శ్రమకు తగిన ఫలితం ఇవ్వని వ్యవస్థలోనే సమస్య ఉంది. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, ఏళ్ల తరబడి ఎదురుచూపులు, కానీ ఎవరిపైనా చర్యలు లేవు. కోటాలో విద్యార్థులు గొంతెత్తారు. నిరసనలు జరిగాయి.

# 'నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి'

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ గురువారం జెన్-జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు."ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నియంత్రిస్తోంది. వారికి జెన్ జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్?కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి. విద్యార్థుల పట్ల ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, పెల్లెట్‌గన్?, లాఠీఛార్జ్ రూపంలో విద్యార్థులపై జరిగిన అణచివేతను ఆయన ఖండించాలి. కానీ దీనిపై ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారు ఇవన్నీ కేవలం కంటితుడుపు చర్యలు మాత్రమే."- కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ఎంపీయువతకు అండగా కాంగ్రెస్ పార్టీ!కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు మద్దతుగా నిలుస్తుందని కేసీ వేణుగోపాల్ పునరుద్ఘాటించారు. "న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఎక్కడ నిజాయితీగా పోరాడినా, మేము వారికి అండగా ఉంటాం" అని అన్నారు. మోహన్ భాగవత సర్టిఫికెట్ అవసరంలేదు!ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్? గురువారం జెన్ జీ, జెన్ ఆల్ఫా యువతతో జరిపిన ముఖాముఖిపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ శుక్రవారం స్పందించారు. దేశంలోని యువతకు ఆర్ఎస్ఎస్ చీఫ్ నుంచి ఎలాంటి సర్టిఫికెట్





అవసరం లేదని అన్నారు.ఇంతకు ముందు, కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే కూడా ఆర్ఎస్ఎస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. వారు మాట్లాడే భాష మార్చినంత మాత్రాన, వారి భావజాలం మారదని ఎక్స్ వేదికగా అన్నారు. "ఆర్ఎస్ఎస్, బీజేపీలు తమ పదజాలాన్ని అప్?డేట్ చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. కానీ దురదృష్టవశాత్తు అది వారి భావజాలాన్ని మార్చలేదు. ప్రజలను విభజించడం, యువతను తప్పుదోవ పట్టించడం, ద్వేషాన్ని కొత్త ప్యాకేజింగ్?లో చూపించడం అనే అసలు నిజం మారదు" అని విమర్శించారు.ఎఫ్‌సీఆర్ఏ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం!మరోవైపు విదేశీ విరాళాలను నియంత్రించే (ఎఫ్‌సీఆర్ఏ) బిల్లును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. అయితే పార్లమెంటరీ నిబంధనలను పక్కనపెట్టి ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు, 2026ను ఈ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్?సభలో మళ్లీ ప్రవేశపెట్టారు. విదేశాల నుంచి వచ్చే విరాళాల్లో పాదర్శకత, జవాబుదారీతనం పెంచే లక్ష్యంతో 2010 నాటి ఎఫ్?సీఆర్?ఏ చట్టాన్ని సవరించేందుకు ఈ బిల్లును తీసుకొచ్చారు.

# రాష్ట్ర ప్రజల కోసం వ్యక్తిగత అవమానాలైనా ఎదుర్కొంటా:



**చెన్నై:** తమిళనాడు సీఎం విజయ్‌రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడారు. కావేరి జల వివాదం నేపథ్యంలో.. తమిళనాడు ప్రయోజనాల కోసం వ్యక్తిగత అవమానాలైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎం విజయ్ పేర్కొన్నారు. కావేరి అంశంలో రాజకీయం చేసే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదన్నారు. మేకదాతు డ్యామ్ అంశంలో రాష్ట్రం తమ హక్కులను ఎప్పటికీ వదులుకోదన్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. కావేరి జల వివాదంపై చర్చించేందుకు ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు. కానీ మేకదాతు డ్యామ్ అంశంలో కర్నాటక సర్కారు మాత్రం దూసుకెళ్తున్నట్లు చెప్పారు.టీవీకే సర్కారుపై వస్తున్న విమర్శలకు విజయ్ కౌంటర్ ఇచ్చారు. తమిళనాడు జీవాధారం కావేది నది అన్నారు. ఈ అంశాన్ని రాజకీయం చేసే ఆలోచన తనకు లేదన్నారు. తమిళనాడు జలహక్కుల కోసం కావేరి అంశంలో కర్నాటక సర్కారుతో చర్చలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం విజయ్ అన్నారు. అంశంలో సభ్యులందరూ ఏకాభిప్రాయంతో తీర్మానాన్ని సపోర్టు చేశారన్నారు.

# ఆందోళన వద్దు నేను మీతోనే ఉన్నా



**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు.
పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలతో ఎంపీలు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.ఈ సమావేశానికి శివసేన నుంచి ఏడుగురు, ఎన్‌సీపీఐ తరఫున 20 మంది, ఎన్‌సీపీ(అజిత్ పవార్ వర్గం) నుంచి ఇద్దరు సహా మొత్తం సుమారు 45 మంది ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల టీఎంసీని వీడి ఎన్‌డీఏలో చేరిన ఎంపీలు, అలాగే ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మాజీ శివసేన ఎంపీలకు ప్రధాని ప్రత్యేక భరోసానిచ్చారు. 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం. ఈ కూటమిలోని ప్రతి పార్టీకి చెందిన ఎంపీకి సమానమైన గౌరవం ఉంటుంది. నేను ఒక పార్టీకి మాత్రమే కాదు.. ప్రతి ఎంపీకి అండగా ఉంటాను. ఇందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదు' అని మోదీ చెప్పుకొచ్చారు. భేటీ అనంతరం ఒక్కో ఎంపీతో విడివిడిగా మాట్లాడిన మోదీ.. వారి వారి నియోజకవర్గాల పరిస్థితులు, అక్కడి ప్రజా , అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ ప్రాంతాన్ని ఎందుకు మూసివేయకూడదు:

**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో నిరసనలకు ప్రధాన వేదికగా ఉన్న జంతర్‌మంతర్ ప్రాంతాన్ని పూర్తిగా మూసివేయాలని ఎందుకు ఆలోచించడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. నగరం నడిబొడ్డున జరిగే ఆందోళనలతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం నగరాన్ని అనవసరంగా బందీగా మార్చే పరిస్థితి ఉండకూడదని జస్టిస్ అమిత్ మహాజన్ వ్యాఖ్యానించారు. జంతర్‌మంతర్‌ను నిరసనల కోసం కొనసాగించాలా, వద్దా? అనేది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ, తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇలాంటి కార్యక్రమాలు జరగకూడదని ఆయన స్పష్టం చేశారు.ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ అమిత్ మహాజన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుత నిరసనకు అనుమతి కోరుతూ జులైలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ.. ఢిల్లీ పోలీసులు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వడం కానీ, తిరస్కరించడం కానీ చేయలేదని కోర్టుకు పిటిషనర్ తరఫు




న్యాయవాది సంజయ్ ఘోష్ తెలిపారు. నిరసనకు గరిష్ఠంగా 75 మంది మాత్రమే హాజరవుతారని, అయినప్పటికీ పోలీసులు దరఖాస్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదని ఆయన వాదించారు. ఈ సందర్భంగా జంతర్‌మంతర్‌ను ఎందుకు మూసివేయకూడదని జస్టిస్ మహాజన్ ప్రశ్నించారు. నగరంలో ఇలాంటి నిరసనలు జరగకూడదనేది తన అభిప్రాయమన్నారు. అది ప్రభుత్వ నిర్ణయమే అయినప్పటికీ.. నగర ప్రజలం దరినీ ఎందుకు ఇబ్బందులకు గురిచేయాలని న్యాయమూర్తి ప్రశ్నించారు. జంతర్‌మంతర్‌ను నిరసనల కోసం ప్రత్యేక ప్రదేశంగా కొనసాగించాలా, లేదా? అనే అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే పరిశీలిస్తోందని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మహాజన్ స్పందిస్తూ తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం అక్కడ నిరసనలు ఉండకూడదని మరోసారి స్పష్టం చేశారు. అయితే, ఢిల్లీలో శాంతియుత, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం ఉండదా? అని సంజయ్ ఘోష్ ప్రశ్నించారు. అది పోలీసులు నిర్ణయించాల్సిన విషయమని, నగరంలో నిరసనలకు అవకాశం కల్పించడం సాధ్యం కాకపోతే వారు తగిన నిర్ణయం తీసుకుంటారని జస్టిస్ మహాజన్ సమాధానమిచ్చారు. అయితే ఢిల్లీలో ప్రజాస్వామ్య నిరసనలకు అవకాశం లేదని ప్రభుత్వం బహిరంగంగా చెప్పాలని, తాము దానిని అంగీకరిస్తామని ఘోష్ అన్నారు.తాను ప్రజాస్వామ్య నిరసనలకు వ్యతిరేకం కాదని, అయితే వాటి వల్ల సాధారణ ప్రజల జీవనం స్తంభించకూడదనే అంశాన్నే ప్రస్తావిస్తున్నానని జస్టిస్ మహాజన్ చెప్పారు. షాహీన్‌బాగ్ కేసులో సుప్రీంకోర్టు శాంతియుత నిరసన హక్కును అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు గుర్తించిందని సంజయ్ ఘోష్ గుర్తు చేయగా.. 'అవును.. కానీ నగరాన్ని బందీగా మార్చకూడదు కదా' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అనంతరం ఆల్ ఇండియా దళిత్ క్రిస్టియన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ దాఖలు చేసిన నిరసన అనుమతి దరఖాస్తుపై ఆగస్టు 8లోగా నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.